19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల


సోమవారం 17 నవంబరు 2025 | పేజీలు 8

# మహిళలు ఆర్థికపరిపుష్టి సాధించాలి

- సామాజిక భద్రత, పౌష్టికాహారం అందించే లక్ష్యంగా ఎగ్ కార్టులు ఏర్పాటు
- రూ.50 వేలు ఆర్థిక సహాయం, మండలానికో ఎగ్ కార్ట్‌కు శ్రీకారం
- ఎగ్ కార్ట్స్, తోపుడు బండ్లు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి




టంగుటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ, ఎన్ఈసిసి (నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ) సహకారంతో కొండపి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఎగ్ కార్ట్స్, తోపుడు బండ్లు ఆదివారం మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలలో ఆర్థిక పరిపుష్టిని, సామాజిక భద్రత దిశగా పౌష్టికాహారం అందించే లక్ష్యంతో డిఆర్డిఏ వెలుగు స్వయం సహాయక బృంద మహిళలకు ఎగ్ కార్ట్ తోపుడుబండ్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 50 వేల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. ఈ ఎగ్ కార్ట్స్ ఏర్పాటు ద్వారా కోడిగుడ్లు వాటి ఉత్పత్తులను మహిళలు వినియోగించి వారిలోని పౌష్టికాహార లోపాన్ని అధిగమించాలనే సీఎం చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక ఎగ్ కార్ట్స్ బండి ఏర్పాటుకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో ఆరు మండలాలకు ఆరు ఎగ్ కార్ట్స్, బండ్ల ఏర్పాటుకు లబ్ధిదారులను గుర్తించి బండి ఏర్పాటుకు ఆర్థిక సాయం చేశామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, స్వయం ఉపాధి ప్రోత్సాకాలతో పి-4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలన దిశగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. మహిళలు స్వయం ఉపాధికి ఉపయోగపడతాయని, ఆరు ఎగ్ కార్ట్స్ మంజూరు చేసినట్టు మంత్రి స్వామి పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే వేగేశన కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరైన గవర్నర్

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు కుమారుడి వివాహ రిసెప్షన్‌కు రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. సూర్యలంక రోడ్డులోని అజంతా భ్రమరాంబలో జరిగిన రిసెప్షన్‌కు విచ్చేసిన ఆయన నూతన వధూవరులు వేగేశన రాకేష్‌వర్మ, రూప నాగదేవిక దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ బి.ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావన, బాపట్ల ఆర్డీవో గ్లోరియా, డిఎస్పీ రామాంజనేయులు, తహసీల్దార్ షేక్ సాలిమా హాజరయ్యారు.

# రూ.6.90 కోట్లతో 20 కమ్యూనిటీ హాళ్లు

- తూర్పుకొప్పెరపాడులో గోకులం షెడ్లు, కమ్యూనిటీ హాలు ప్రారంభం
- అందరికీ అందుబాటులో ఉండేలా నిర్మాణాలు: మంత్రి గొట్టిపాటి రవికుమార్
- యువత భవిష్యత్తు కోసం సీఎం చంద్రబాబు పోరాటం



అద్దంకి, పంగులూరు, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో రూ.6.90 కోట్లతో 20 కమ్యూనిటీ హాళ్ల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా యని, ప్రజా సంక్షేమమే పరమా వధిగా కూటమి పాలన సాగుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని తూర్పుకొప్పెరపాడులో ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్థానిక బీసీ కాలనీలో సిఎస్ఆర్ నిధులు

మిగతా 6లో

# చేయి తడపాల్సిందే.. కాళ్లు అరగాల్సిందే!!

- అన్ని సక్రమంగా ఉన్నా అడిగినంత ఇవ్వాల్సిందే
- సీసీఎల్ఏ హైకోర్టు ఉత్తర్వులున్నా మంజూరు చేయని తహసీల్దార్
- నెలల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న బాధితులు



మర్రిపూడి, మేజర్‌న్యూస్: ఆ తహసీల్దార్ పనితీరే సపరేటు.. అన్ని సక్రమంగా ఉన్నా, అడిగినంత ఇచ్చుకుంటున్నప్పటికీ ఫలితం శూన్యం. దీంతో బాధితులు చేతిచమురు వదిలించుకుని నెలల తరబడి కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీ దిక్కున చోట చెప్పుకోండని ఛీత్కరించుకుంటూ సమాధానం చెబుతున్నారంటూ బాధితులు వాపోతున్నారు. గతంలో ఎన్నడూ ఈ పరిస్థితులు లేవని

మిగతా 6లో




# బ్రిటీష్ నియంతృత్వాన్ని ఎండగట్టిన 'గ్రంథాలయ ఉద్యమం'



అద్దంకి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మూడవరోజు అద్దంకి గ్రంథాలయ శాఖ నందు జరిగినది. ఈ కార్యక్రమనకు గ్రంథాలయ వారోత్సవాల ప్రోగ్రాం ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా చీరాల డిప్యూటీ డీఈవో గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ నియంత పోకడలను పాలనను గ్రంథాల ఉద్యమం ద్వారా ప్రజల్లో చైతన్య నింపి బ్రిటీష్ నియంత పాలనను ఎండగట్టిన గ్రంథాలయ స్ఫూర్తి దేశ చరిత్రలో అందరికీ ఆదర్శమని గంగాధర్ అన్నారు. రిటైర్డ్ ఆర్జెడి డాక్టర్ ఉబ్బ దేవపాలన మాట్లాడుతూ నాడు స్వాతంత్ర సమరంలో గ్రంథాలయ ఉద్యమకారులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరు నాగభూషణం, రఘుపతి వెంకటరత్నం నాయుడు, గాడి చర్ల సర్వోత్తమ రావు, ఆదిరాజు వీరభద్రరాజు మొదలగు వారైన మహానుభావులు అందరికీ మనం రుణపడి ఉన్నామని ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో ప్రజలను పుస్తక పఠనంలో చైతన్య పరచాలని గ్రంథాలయాలే మౌన దేవాలయాలు అని దేవపాలన అన్నారు. ఇనుప స్టాండ్తో కూడిన 400 పుస్తకాలు ఈ గ్రంథాలయానికి దేవ పాలన ఇప్పటివరకు అందజేసారు. ఈ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను బాధ్యతగా తీసుకున్న మన్నం త్రిమూర్తులు ను వక్తలు అభినందించారు. కార్యక్రమం చివర ప్రోగ్రాం ఆర్గనైజర్ త్రిమూర్తులు అందరు చేత గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి శాఖ గ్రంథ పాలకురాలు వసుంధర దేవి, కాటూరి నరసయ్య, పిసిహెచ్ కోటయ్య, లకరాజు శ్రీనివాసరావు, మల్లాది శ్రీనివాసరావు, దివాకర్ దత్తు, రఫీ, సుబ్రహ్మణ్యం, శశిధర్, ఆంటోనీ, రమేష్, సాహితీ సాంస్కృతిక సంస్థల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స చేఇంచుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో వేటపాలెం గ్రామంకు చెందిన ప్రొద్దుటూరు యేసుపదం కు రూ1,20,010 లు,మండూరు గ్రామంకు చెందిన పగడాల స్వాగిల్ కు రూ 20,000 లు పెదగాదేలవర్రు గ్రామం కు చెందిన మొగిలి పార్వతి కి రూ 26,500 లు,వలివేరు గ్రామం ఆరమల్ల అరుణ కుమారి కి రూ 81,000 లు.మొత్తం రూ 2,47, 510 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో అందచేసిన మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు ఆదివారం అందించారు.

## ఓట్ చోర్‌తోనే బీహార్ ఎన్నికల్లో బిజెపి విజయం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బీహార్ ఎన్నికలలో ఫలితాలను నిశితంగా పరిశీలిస్తే పోలైన ఓట్ల కంటే ఈవీయంలో లెక్కించిన ఓట్లు అధికంగా ఉన్నాయని,ఆ విధంగా ఓట్ల పెరుగుదలపై ఈసీ విచారణ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు.ఆదివారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ బీహార్, హర్యానా రాష్ట్రాలలో ఓట్ చోర్ ఎలా జరిగిందో అనే దానిపై కాంగ్రెస్ అగ్ర నేత,లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆధారాలతో మీడియా ముఖంగా నిరూపించారని, మొదటి నుంచి బీహార్ ఎన్నికలో నూతన ఓట్లు చేర్చటంలో,ఉన్న ఓట్లు తొలగించడంలో అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని,తాజాగా బీహార్ ఎన్నికల ఫలితాలు అందుకు నిదర్శనం అన్నారు.బీజేపీ,ఈసి చేస్తున్న ఓట్ల చోరీ మోసాన్నీ ప్రజలు క్షమించారని తెలియజేశారు. బీజేపీ ఎన్నికల్లో ఓట్ చోర్ చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అపహస్యం చేస్తుందని,దీనిపై కాంగ్రెస్ శ్రేణులు, ఇతర పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని గోపి తెలియజేశారు.



## సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి వెండి కిరీటం బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారికి వెండి కిరీటము బహుకరించినారు. 1.480 కేజీల వెండి కిరీటము 2.80 లక్షల విలువ గల కిరీటాన్ని చిలకలూరిపేట మండలం ఐటీ సెంటర్ కు చెందిన డేరంగుల వెంకటేశ్వర్లు ధర్మపత్ని అంజమ్మ, వారి కుమారులు రామాంజనేయులు, చిరంజీవి ,మనవడు వీరాంజనేయులు, దేవస్థాన చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ రావు అందించారు. స్వామివారి పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి చిత్రపటం ఇచ్చి తీర్థ ప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యుడు బత్తుల చంద్రశేఖర్, ప్రధాన అర్చకులు కోట లక్ష్మీనారాయణ, బాలాజీ పాల్గొన్నారు.






## గ్రంథాలయం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన భట్టిప్రోలులోని శ్రీమాటూరు రామరావు శాఖ గ్రంధాలయంతో 58 వ జాతాయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం బాలికలకు"రంగ వల్లుల"పోటీలను నిర్వ హించినట్లు శాఖా గ్రంథాలయ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ తెలిపారు.ఈ పోటీలలో 34 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు.ఈ కార్యక్రమనికి న్యాయ నిర్గాంగా మెడతాటి భవాని న్యాయ నిర్ణయతగా వ్యవహరించారని తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులు భవాని గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులు అయిన ఎస్ ఆర్. రంగనాధన్,అయ్యంకి వెంకట రమణ, పాతూరు నాగభాషణము గ్రంధాలయాలకు చేసిన సేవల ను కొనియాడారు.ఈ రంగ వల్లుల పోటీల లో సీనియర్ విభాగంలో కె.ప్రణతి,ఎ.జైష్ణవి లిఖిత,టి.నాగ అశ్వని,టి.గీతిక,జూనియర్ విభాగంలో టి సరస్వతి,కె లేఖ్యశ్రీ సాధించారు.ఈ కార్యాక్రమంలో తలశిల సత్యవతి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద కార్తీకమాస పూజలు





చీరాల, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా బాపట్ల జిల్లా చీరాల మండలం పేరాలలోని ముత్యాల పేటలోని శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి చెట్టు వద్ద ఆదివారం శ్రీ వీర వెంకట సత్యన్నారాయణ స్వామి వ్రత మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సామూహిక వ్రత పూజలో పెద్ద 120 మంది దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహాలక్ష్మమ్మ అమ్మవారి చెట్టు ను బంగారు, వెండి ఆభరణాలతోప్రత్యేకంగా అలంకరించారు. అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్చకులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా మహాలక్ష్మమ్మ భక్త సమాజం ఆధ్వర్యంలో అమ్మవారి చెట్టు వద్ద కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని గత ఎనిమిది ఏళ్ళుగా క్రమం తప్పకుండా సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అమ్మవారిని పూజిస్తే సకల పాపాలు తొలిగి,ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు.





## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని నిజాంపట్నం శాఖా గ్రంథాలయ అధికారి ఎన్.విజయలక్ష్మి అన్నారు.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నిజాంపట్నం శాఖా గ్రంథాలయంలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టే ప్రమాదకరమైన మాయజాలం వంటివని, వాటి బారి నుంచి బయటపడేందుకు విద్య, జాగృతి, గ్రంథాలయాల ద్వారా వచ్చే జ్ఞానం ప్రధాన ఆయుధాలుగా ఉపయోగపడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్స్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కర్తార్‌సింగ్ సరభా వర్ధంతి



రేపల్లె మేజర్‌న్యూస్: భారతీయ విప్లవకారుడు, అతను యువ విప్లవకారుడు భగత్ సింగ్‌కు స్ఫూర్తినిచ్చాడని డివైఎఫ్ఐ కార్యదర్శి కెవి లక్ష్మణరావు అన్నారు. ఆదివారం స్థానిక కొరటాల మీటింగ్ హాల్ నందు కర్తార్ సింగ్ సరభా చిత్ర పటానికి అధ్యక్షులు సి హెచ్ ప్రకాష్ పూల దండలతో నివాళ్లు అర్పించారు అనంతరం డివైఎఫ్ఐ కార్యదర్శి కెవి మాట్లాడుతూ కర్తార్ సింగ్ సరబాను 1915 నవంబర్ 16న 19 సంవత్సరాల వయసులో బ్రిటిష్ వారు ఉరితీశారని. అతను గదర్ పార్టీలో ప్రముఖ సభ్యుడు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడు అని కొనియా డారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎ. రత్నాకర్, వై నవీన్ , రత్నబాబు , సూర్య పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు

చీరాల రూరల్ మేజర్‌న్యూస్: చీరాల మండలం గ్రామ పంచాయతీ పరిధిలోని బీ డీ సి లైబ్రరీ నందు జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనము వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నారు. ఆదివారం గ్రామ పెద్దలు, విద్యార్థులు సహకారంతో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి గ్రంథాలయానికి చేసిన సేవలను ముఖ్యఅతిథి పాల్గొని తిరుపతి టీటీడీ ఏఇ కర్ణ చంద్రశేఖర్ కొనియాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు తాను చదువుతున్న విద్యాలయాల్లోనే కాకుండా సెలవు దినాల్లో గ్రంథాలయాలకు వచ్చి వివిధ రకాల పుస్తకాలను చదివి బాల్య స్థాయి నుండే ఉన్నత పరీక్షలకు ప్రిపేర్ అయ్యి, సమాజానికి ఉపయోగపడే భావి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల గ్రంథాలయ అధికారి ఏ. ప్రసాద్, జాండ్రపేట బీడీసి గౌరవ లైబ్రరియన్ యన్నం లక్ష్మి నారాయణ, ఒంగోలు రైజ్ గాంధీ ఇంజనీరింగ్ కాలేజీ లైబ్రరియన్ డాక్టర్ నాసిక శివాజీ, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘ్ ప్రతినిధులు బండ్ల బాబు, బుసము శ్రీనివాసరావు, బొడ్డు లలిత మోహన్, పొలాని గణేష్, గ్రామ సభ్యులు షైక్ ఖాసింబి, షైక్ అమీర్ బీ, గోలి అజయ్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన విన్నకోట సురేష్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణం లోని భీమవారిపాలెం లేళ్ల నరేంద్రనాథ్ పద్మావతి పుత్రుడు లేళ్ళ హరేంద్ర సాయి నాథ్ అండ్ అంబటి మురళీ కృష్ణ, నాగరాజు కుమారి, పుత్రిక మధు సాయి రిసెప్షన్ కార్యక్రమానికి ఆదివారం హాజరై వధూ వరులని ఆశీర్వదించిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ , తూర్పు సత్రం చైర్మన్ మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి , బాపట్ల డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసేన నాయకులు కారుమూరి ఆంజనేష్, తిరుమలశెట్టి దయా సాగర్ ,తదితరులు పాల్గొనారు.

# పలువురిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్





పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని రామకూరులో పర్యటించి పలువురిని పరామర్శిం చారు. రామకూరు గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన మహమ్మద్‌వలి కుటుంబాన్ని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పరామర్శించారు. మరణించిన మహమ్మద్ వలి చిత్రపటానికి గొట్టిపాటి రవికుమార్ పూల మాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సాను భూతిని తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి సంఘ టనపై బాధను పంచుకున్నారు. కుటుంబా నికి



అండగా ఉంటామని హామీ ఇచ్చారు గ్రామం లోని విద్యుత్ సౌకర్యాల భద్రతపై మరింత పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడ్డ దొడ్డక శ్రీను కుమారుడు అభిరామ్‌ను విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవి కుమార్ పరామర్శించి, కుటుంబ సభ్యుల నుంచి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మస్తాన్‌రావు ఇటీవలే కాలుకు శాస్త్ర చికిత్స చేయించుకొగా వారి నివాసానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెళ్లి మస్తాన్ రావు పరామర్శించి, ఆరోగ్య విషయమై వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మానం సుబ్బారావు, వైస్ సర్పంచ్ పెదవల్లి అశోక్, పలువురు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గాండ్ల కార్తీక వనభోజనాలు





పొదిలి, మేజర్‌న్యూస్:అఖిల గాండ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక దర్శి రోడ్ లోని గోశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకటకృష్ణ రావు ,ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం మహొూత్సవం. గోపూజ మరియు మహాశివ అభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహి ంచారు. అనంతరం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర సలహాదారులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తిరుపతి హరిగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 26జిల్లాలలో జిల్లాలో ఉన్న గాన్ల సామాజిక వర్గం యొక్క ఐక్యతను అభినందించారు. అనంతరం జిల్లా గౌరవ సలహాదారులు తగ్గేల నాగభూషణం మాట్లాడుతూ 2000 సంవత్సరంలో సంఘం స్థాపించామని 25 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా జిల్లాలో సిల్వర్ జూబ్లీలో మహొూత్స వాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. మార్కాపురం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ భారతదేశాన్ని పరిపాలి స్తున్న గొప్ప నాయకులు బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి నరేంద్ర మోడీ అనుకొని యాడుతూ బిసి లకు 18 రకాల వృత్తుల వారికి ఏర్పాటుచేసిన విశ్వకర్మ పథకంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి మాట్లాడుతూ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పిల్లలను చక్కగా చదివించుకోవాలని చదువులో రాంచినట్ల యితే అన్ని రంగాల్లో రాణించగలరని తెలిపారు. అనంతరము సాంప్రదాయ పద్ధతిలో విందు భోజనం ఏర్పాటుచేసి తదుపరి మహిళలకు కుర్చీలాట కోలాటం డ్యాన్స్ నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గిద్దలూరు ప్రభాకర్ హరి గోపాల్ వరికుంట్ల రాజా సిరిగిరి సత్య మరియు ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు తంగేళ్ల నాగభూషణం ప్రధాన కార్యదర్శి వరికుంట్ల వెంకటశ్వర్లు జిల్లా యూత్ కన్వీనర్ రోషన్ బాబు జిల్లా గౌరవ సలహాదారులు చిట్టెంశెట్టి పెద్ద సుబ్బారావు కోశాధికారి వరికుంట్ల హనుమంతరావు ఏరువ వెంకటరామయ్య దుడ్డు హరి బట్టు పిచ్చయ్య ఫణి మాధవి హారిక అనూష తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపురం పునఃనిర్మాణ పనులు ప్రారంభం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని అతిపురాతన శివాలయం శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం రాజగోపురం పునఃనిర్మాణ పనులు ఆదివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా రాజగోపురంపై ఉన్న పిచ్చిమొక్కలు రాళ్ళు తొలగించారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధి కమిటీ నిర్వాహకులు గ్రామస్థులు పరిశీలించి రాజగోపురాన్ని దాతల సహకారంతో ఆధునీకరించి నిర్మాణపనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధి హేమసుందరం, ఇండ్ల వెంకటసత్యం, పాములపాటి నరసయ్య, నాయుడు నారాయణ, రేనాటి వెంకటేశ్వర్లు, గోను సుబ్బయ్య, రాయిని వెంకటేశ్వర్లు, సుబ్బారాయుడు తదితరులు ఉన్నారు.

# ఘనంగా 'సనాతన ధర్మక్షయం కలిధర్మమయం' పుస్తకావిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత డిప్యూటీ మేనేజర్ అచ్యుతుని శ్రీనివాసరావు రచించిన సనాతన ధర్మ క్షయము బికలి ధర్మమయము పుస్తక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షు రాలు తేళ్ల అరుణ సభ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ సమకాలీన సమాజానికి ఇటువంటి రచనలు అవసరమన్నారు. మతాల మధ్య సమన్వయాన్ని రచయిత చక్కగా ప్రతిబిం బించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత విశ్లేషకులు డా.బీరం సుందరరావు, ఒంగోలు 35వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శాండిల్య, కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, పద్యసారస్వత పరిషత్ అధ్యక్షులు మాగంటి శ్రీరామమూర్తి, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృ తిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, స్వాతంత్ర సమరయోధుని కుమారుడు పర్వతం రాంప్రసాద్, ఆధ్యాత్మికవేత్త నెమ్మాని సీతారామ మూర్తి, డాక్టర్ విద్యా శంకర్, డా.రోహిణి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.నరసం జిల్లా కోశాధికారి బీరం అరుణ వందన సమర్పణ చేశారు.





## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవం

పంగులూరు, మేజర్‌న్యూస్: మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం పంగులూరులోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా రంగంలో సేవలు అందిస్తున్న పలువురు విలేకరులు సిహెచ్ మధుసూదనరావు, పి ఏలియా, యం నాగేశ్వరరావు,యం వెంకటేశ్వర్లు, జి.చంద్రయ్య, యం శ్రీహర్ష లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు తక్కెళ్ళ పాటి రామకృష్ణ, కార్యదర్శి తక్కెళ్ళ పాటి నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ తరపున 6వ సారి రక్తదానం చేసిన యువకుడు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కూచపూడికి చెందిన మందా తిరుపాలు అనే పేషెంట్‌కు O+ve బ్లడ్ అవసరం కాగా వారి కుటుంబ సభ్యులు భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ను సంప్రదించగా భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యుడైన బుట్టి కిరణ్ రక్తధానం చెయ్యడం జరిగింది. భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ స్థాపించిన రెండున్నర సంవత్సర కాలంలో ఈ యువకుడు 6 సార్లు రక్తధానం చెయ్యడం విశేషం. ఈ సందర్బంగా క్లబ్ సభ్యులందరు బుట్టి కిరణ్ నుకు ధన్యవాదములు తెలిపారు.

## కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

టంగుటూరు మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ అంతర్జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం గ్రంథాలయ ఉద్యమానికి సేవలు అందించిన గాడి చర్ల హరి సర్వోత్తరావు, అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, ఎస్సార్ రంగనాదు చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ నిర్వాహకులు , గుమ్మడి వర్ధన్ రాజు విద్యార్థిని విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శాఖా గ్రంథాలయం మార్కాపురం నందు నిర్వహించారు.ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు సీనియర్స్ విభాగము జూనియర్స్ విభాగాలకు పాటల పోటీలు నిర్వహించారు. ఈపాటల పోటీలను ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఎఫ్ఎస్సి కార్యదర్శి జీవి శివారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ పాటల పోటీలకు జడ్జిలుగా గుంట్ల నాగదివ్య, వావిచెర్ల సుభాషిణి, ప్రమీల నిర్వహించారు. ఈ పాటల పోటీలకు జడ్పీహెచ్ స్కూల్ బాయ్స్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ గర్ల్స్ ఓం సాయి వికాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి సన్నిధిలో పువ్వాడి పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: మిట్టపాలెం గ్రామంలోని శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ పామూరు మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి సన్నిధిలో అర్చకులు వైదిక మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలను కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల మండలం గవినివారిపాలెం గ్రామంలోని అయ్యప్ప మాలధారులు వద్ద మూడి సాయి స్వామి గృహం నందు వైభవంగా జరిగిన అయ్యప్పస్వామి పడిపూజా, భజన కార్యక్రమంలో శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకొని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.



## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పఠాన్

కర్లపాలెం, మేజర్ న్యూస్. బాపట్ల విచ్చేసిన గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు సమక్షంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కర్లపాలెం గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, టీడీపీ కర్లపాలెం ప్రధాన కార్యదర్శి షేక్ బాజి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



## కాపుల ఐక్యత బలోపేతం కావాలి

**- మాజీ ఎమ్మెల్యే ఆమంచి**

వేటపాలెం మేజర్‌న్యూస్: కాపుల ఐక్యత మరింత బలోపేతం కావాలని చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు వనబోజనాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాపుల ఐక్యత కోసం కృషి చేస్తున్న వేటపాలెం మండల జనసేన అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. గుంటముక్కల నాగేశ్వరరావు, మామిడాల శ్రీనివాసరావు, మిరియాల శ్రీనివాసరావు, చింతా రమేష్‌ల సేవలను కొనియాడారు. కాపు జేఏసీ నేత సందు జనార్ధన్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఆధ్యాత్మికత సేవా స్ఫూర్తి కలయిక వనసమారాధనలు


రేపల్లె, మేజర్‌న్యూస్: కార్తీక మాసంలో ఏర్పాటు చేసే వనసమారాధనలు ఆధ్యాత్మికత సేవా స్ఫూర్తి కలయిక అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం రేపల్లె మండలం పూయ్యూరివారిపాలెం లో సాంబశివ సన్ సిటీ బ్రోచర్ లో రేపల్లె పట్టణ గౌడ సంఘీయుల ఆత్మీయ కార్తీక వనసమారాధన నిర్వహించారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. నాయకులు మంత్రి అనగాని కి ఘన స్వాగతం పలకటంతో పాటు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ కార్తీక వనసమారాధన ఆధ్యాత్మిక చింతన, ఆనందం ఆరోగ్యం సందేశం కలయిక పేదవారికి సాయం చేసేందుకు అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే సమాజంలో మార్పు సాధ్యమన్నారు. ఆధ్యాత్మికతతో కూడిన వనభోజనం కార్తీక వనభోజనాలు మనకు ఆనందం ఆరోగ్యం, ఐక్యత అనే సందేశాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే అందరూ ఐక్యమత్యంగా ఉండి పేదవారికి తోడ్పాటు అందించాలనే ఆవశ్యకతను వారు స్పష్టం చేశారు. కార్తీక వన సమారాధనలు సమాజ సమైక్యత, మానవ సంబంధాలు పెంపొందించటానికి దోహదపడతాయని ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది సమాజ సమైక్యతకు, మానవ సంబంధాలు పెంపొందించుకోవడానికి కార్తీక మాస వనసమారాధనలు దోహదపడతాయని అన్నారు. ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రజలందరిపైన వుందన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే సంప్రాదాయలు, విలువలు నేర్పించటంతో పాటు ప్రకృతి గొప్పతనం, ప్రకృతి పరిరక్షణ అవగాహ కల్పించాలన్నారు. మంత్రి ప్రజలతో కలసి ఆధ్యాత్మిక కార్తీక వన సమారాధన వాతావరణాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి సి సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్, గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్, మోర్ల అంజ య్య, సోములు, పడమట సాంబయ్య, మేకసుబ్బారావు, వీరయ్య, గుడికాయలంక శ్రీనివాసరావు, గుర్రం మురహరిరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి ఎస్) గౌడ సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

# ధీరజ్ కోట్ల కథా పురస్కారానికి ఎంపికైన ఎం.బి.ఎస్ ప్రసాద్



అద్దంకి, మేజర్‌న్యూస్: ధీరజ్ కోట్ల కథా పురస్కారం 2025 సంవత్సరానికి గాను ప్రథమ బహుమతికి ఎం బి ఎస్ ప్రసాద్ రచించిన "వశీకరణం" కథా సంపుటిని ఎంపిక చేయడం జరిగిందని పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకలు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. వీరికి 10,000 రూపాయల నగదు బహుమతి ఇవ్వబడుతుందన్నారు. ద్వితీయ బహుమతుల కోసం నల్లరేగడి నేలల్లో (పాలగిరి విశ్వప్రసాద్), పంకజం పదనిసలు (స్వరాజ్య పద్మజ కుందుర్తి), గారడీవాడు (మునిసురేష్ పిళ్లె), అలీబాబా అరడజను దొంగలు ( దేశరాజు), మౌనం ఎరుపు(బి. మురళీధర్)వేల్చేరు చంద్రశేఖర్ కథలు(వేల్చేరు చంద్రశేఖర్), నాతిచరామి(గొర్తి శ్రీనివాస్) కథా సంపు టులు ఎంపిక చేయబడ్డాయన్నారు. ముప్పై సంవత్సరాలుగా సాహిత్య సేవ చేస్తున్న టిఎస్ఏ కృష్ణమూర్తి 3000 రూపాయల నగదు బహుమతితో కూడిన విశిష్ట పుర స్కారం కోసం ఎంపిక చేయడం జరిగింద న్నారు. వీటితో పాటు 1,116 రూపాయల ప్రత్యేక పురస్కా రాల క్రింద యువ రచయిత పురస్కారానికి దొండపాటి కృష్ణ (రాతి గుండెల్లో నీళ్లు), బాల సాహిత్య పురస్కారానికి వాసుకి నూచెర్ల (తింగరి కథలు), ఆత్మీయ పురస్కారానికి కేతు పద్మమ్మ ( అమ్మమనసు ) లను ఎంపిక చేయడం జరిగింది. ఈ పోటీ కోసం తమ కథా సంపుటులను పంపిన నూరు మందికి పైగా ఉన్న రచయితలకు వారి పుస్తకాల ధరను చెల్లించి సభా పూర్వకంగా గౌరవించడమే కాకుండా అన్ని పుస్తకాల మీద సమీక్షలను పుస్తకరూపంలో విడుదల చేయడం జరుగుతుందన్నారు. పురస్కార విజేతల ఎంపిక ప్రముఖ సాహితీ విశ్లేషకులు, పురస్కారాల ప్రదాత యన్. రవి శేఖర్ రెడ్డి చేశారు. పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్– అద్దంకి వారి ఆధ్వర్యంలో అద్దంకిలోని పుట్టంరాజు కళాక్షేత్రం నందు జనవరాలో ధీరజ్ కోట్ల పురస్కారాల సభ జరుగుతుందని పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఒక ప్రకటనలో వెల్లడించారు.

## వనభోజనాల్లో ఎరిక్షన్‌బాబు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: శ్రీ శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని వారి దేవస్థానంలో వన భోజన మహోత్సవం శ్రీ శ్రీ వేణుతల కాటంరాజు స్వామి వారి దేవస్థానంలో యాదవ రాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజన మహోత్సవ కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు , అలాగే ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ సిరిపురం వెంకట్రావు యాదవ్ మరియు గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్ గారు ప్రత్యేక అతిథులుగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, భక్తులతో మమేకమై కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భాద్యులు పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ అధ్యక్షత వహించగా ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్‌లి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ శ్రీ వేణుతల కాటంరాజు స్వామి వారి ఆలయ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని. దేవాలయాన్ని ప్రాంతీయ భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడంలో నేను పూర్తిగా అండగా నిలుస్తా అనిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వన సమారాధనలు ఐకమత్యానికి పట్టుకొమ్మలు: ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వన సమారాధనలు ఐకమత్యానికి పట్టుకొమ్మలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలులో తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో శ్రీ మార్కండేయ పద్మశాలియ సేవా సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన అత్యంత ఘనంగా నిర్వహించారు. సోమారాధన ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతం జరుగుతున్న ప్రదేశంలో ఆయన స్వామివారికి టెంకాయ కొట్టి పూజలు నిర్వహించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో సంఘ



శ్రేయస్సుకు సంఘ అభివృద్ధికి కృషిచేయాల న్నారు. శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతాన్ని బట్టు బాల నగేష్ బాబు..నాగలక్ష్మి దంపతులు నిర్వహించారు. మండల పరిధిలోని భట్టిప్రోలు అద్దేపల్లి ఐలవరం తదితర గ్రామాల్లోని పద్మశాలీయ సంఘీయులు వన సమారాధనలో పాల్గొన్నారు. వన సమారాధన కార్యక్రమాన్ని పద్మశాలియ నాయకులు, పర్యవేక్షించారు.

## ఎమ్మెల్యేకు నూర్‌భాషా సంఘం నాయకుల సన్మానం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట పట్టణంలో ఆదివారం ఆదాం గెస్ట్ హౌస్ నందు గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి నూర్ భాషా సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దూదేకుల ఆదాం ఆధ్వర్యంలో సాలువ పూలమాలలతో నూర్ భాషా సంఘం నాయకులతో కలిసి ఘనంగా ఘనంగా సన్మానించి అనంతరం కేక్ కట్ చేయించారు. అశోక్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీ, నూర్ భాషా సంఘం వారికి ఎప్పు డూ అండగా ఉంటుందని తెలిపారు. ఆయనతో మండల పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్ రెడ్డి, కంభం మార్కెట్ యార్డు చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు తిగి రెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల పార్టీ నాయకులు దూదేకుల హుస్సేన్ డి చిన్న తుమ్మల, డి బార్ ఇమామ్, డి సిద్దయ్య ఎక్స్ ఆర్మీ, దూదేకుల మాబు డి నాగూరు డి బాబులయ్య, డి రసూలు నూర్ భాషా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్‌కు ఘనస్వాగతం పలికిన ఎస్పీ



సూర్య ప్రతినిధి, బాపట్ల, మేజర్‌న్యూస్: ఆదివారం బాపట్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ నుజిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఘన స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం పాండురంగపురంలోని గోల్డెన్ సాండ్స్ రిసార్ట్ వద్ద గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ను ఎస్పీ ఉమా మహేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి పుల మొక్కను అందజేశారు





## టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన
# ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

బేస్తవారిపేట మేజర్‌న్యూస్: బేస్తవారి పేట పట్టణంలో ఆదివారం గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేతుల మీదుగా టిడిపి జెండా ఆవిష్కరించి నూతన టిడిపి కార్యాలయం ప్రారంభించారు. బేస్తవారిపేట మండల టిడిపి అధ్యక్షుడు లిసొరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బేస్తవారిపేట టౌన్‌లో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కొత్త కార్యాల యాన్ని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యాలయం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని సూచించారు. ప్రజలకు ఎలా ంటి సమస్య వచ్చినా పార్టీ కార్యాలయం అందుబాటులో ఉండేలా సేవలు అందిం చాలని పిలుపునిచ్చారు. తెలుగు దేశం పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఇంటింటా చేర్చడంలో ప్రతి కార్యకర్త ముందుండాలని సూచిం చారు. కార్యక్రమంలో కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి గుంతిక నరసింహ యాదవ్,బేస్తవారిపేట టౌన్ అధ్యక్షుడు సైదులు, కస్టర్ ఇంచార్జి ముప్పురి రాము, టిడిపి సీనియర్ నాయకురాలు కోటమ్మ, దూదేకుల ఆదాం, మట్ట రమేష్, అలాగే టిడిపి కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాత జర్నలిజం సమాజానికి అవసరం



సంతమాగులూరు మేజర్ న్యూస్: నిష్పక్షపాత జర్నలిజం సమాజానికి అవసరమని అధికారులకు ప్రజా ప్రతినిధులకు బాధ్యతలను తెలియజేస్తూ సమాజ అభివృద్ధిలో "జర్నలిస్టు" ప్రధాన భూమిక పోషిస్తారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు 60వ జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఓర్సు కొండలరావు ఆయన సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్యపాత్రికేయులు వారధిగా పని చేస్తున్నారని పాత్రికేయ వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన తెలిపారు దురదృష్టవశాత్తు సమాజంలో కొన్ని పత్రికలు ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నాయని ఇది సమాజంలో ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని ఆయన అన్నారు పాత్రికేయులకు ప్రభుత్వం త్వరలోనే అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభిస్తున్నది అని ఆయన తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు టిడిపి సీనియర్ నాయకులు చేవూరు వాసురెడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురు యాదవ్ సీనియర్ పాత్రికేయులు బలపనూరి కృష్ణారెడ్డి కంచర్ల సుబ్బారావు నాగూరు బాలు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా విశ్వబ్రాహ్మణ
## 14వ కార్తీక వన సమారాధన మహోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో 14వ కార్తీక వన సమారాధన మహోత్సవం ఒంగోలు కాఫీబారు వెనకాల విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ సంఘీలు బంధుమిత్రులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ హాజరై ఆనందోత్సవాలతో కార్తీక వన సమారాధన మహోత్సవంలో పాల్గొన్నారు ముందుగా పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అందరూ కలిసి కార్తీక వన భోజనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవటం వలన అందరం ఒకరినొకరు కలుసుకొని ఆప్యాయంగా మాట్లాడుకోవచ్చు అని అన్నారు. సంవత్సరానికి ఒకసారి జరిగే ఈ వనభోజన కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు తప్పక కూడా అందరూ హాజరు కావాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు పీఎస్ బాబు, కళ్యాణ మండపం అధ్యక్షులు చోడ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పోతకమూరి బాలసుబ్రమణ్యం, కోశాధికారి మంచా బాబు ఆచారి, మైకేబుల్ ఎండి కొండూరి విశ్వసేన్, ఆదిమూలం సుబ్బారావు, కళ్యాణ మండపం ఆర్గనైజింగ్ సెక్రటరీ చోడ బ్రహ్మ సిద్ధార్థ, విశ్వబ్రాహ్మణ సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

## బిక్షదాతలకు స్వాముల అభినందనలు



సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: సిఎస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారి నందు గల అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు ఆదివారం సిఎస్ పురం పట్టణానికి గంధం పద్మావతి బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా మాలధారణ స్వాములు బిక్షదాతను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపి అయ్యప్పస్వామి సకల దేవతామూర్తుల అనుగ్రహం ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నట్లు మాలధారణ స్వాములు బిక్షదాతలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భిక్షదాత, మాలధారణస్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజలను దోపిడీ చేసేందుకే పాలకుల సనాతన ధర్మం భజన

**సామాజిక, సాంస్కృతిక విశ్లేషకురాలు పిఏ దేవి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతదేశంలో సామాజిక అసమానతలకు మూలం సనాతన ధర్మం అని సామాజిక, సాంస్కృతిక విశ్లేషకురాలు పిఏ దేవి పేర్కొన్నారు. సైంటిఫిక్ సోషల్ స్టడీ సర్కిల్, ఒంగోలు నాలుగవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో 1917 అక్టోబర్ విప్లవం 108వ వార్షికోత్సవ సందర్భంగా సనాతన ధర్మం, సామాజిక అంతరాలు, ప్రజాస్వామ్యం అనే అంశంపై పిఏ దేవి ప్రసంగాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సైంటిఫిక్, సోషలిస్ట్ స్టడీ సర్కిల్ నిర్వహణ బాధ్యులు ఎం వెంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేవి మాట్లాడుతూ అక్టోబర్ విప్లవం ప్రపంచంలోని అన్ని దేశాలతో పాటు దేశంలోని నెహ్రూను కూడా ప్రభావితం చేసిందన్నారు. దేవుడిపై ప్రేమతో జాలి చూపిస్తారని ఆశించారన్నారు. బ్రాహ్మణ కుటుంబాలలో పుట్టిన మహిళలు కూడా శూద్రులే అని సనాతన ధర్మం పేర్కొంటుందన్నారు. సనాతన ధర్మాన్ని సనాతన ధర్మ వాదులే ఆచరించలేని ఆధునిక సమాజంలో మనం ఉన్నాం అన్నారు. మార్పులను ప్రతి ఒక్కరు ఆహ్వానించాలన్నారు. సనాతన ధర్మం పేరుతో దోపిడీకి ప్రతి ఒక్కరూ అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు.




## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషలంకరణ


దర్శి మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో విశేష అంక రణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు దేవాలయ ప్రాంగణమంతా పూలతో శోభాయ మనంగా అలంకరింపజేశారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరింపజేస్తుంటాడు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు దాహర్తి తీర్చేందుకు 75 వేల రూపాయలతో వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేశారు.

## పలు గ్రామాల తెదేపా శ్రేణులతో
# మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలం పుట్టావారిపాలెం అతిథి గృహంలో వెలమవారిపాలెం, కొత్తూరు, గొర్రెపాడు,కూకట్లపల్లి గ్రామాల తెదేపా శ్రేణులతో సమీక్ష సమావేశాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామం వారీగా పార్టీ బలోపేతం, బూత్‌స్థాయి కార్యకలాపాలు, గ్రామాల్లో పార్టీకి పెరుగుతున్న ఆదరణ, స్థానిక సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు వంటి అంశాలను మంత్రి గారు సవివరంగా పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే ప్రభుత్వ యంత్రాంగానికి తెలియజేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసంపర్కాన్ని మరింత బలోపేతం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరవేయాల్సిన అవసరాన్ని మంత్రి గుర్తుచేశారు. సమీక్షా సమావేశంలో స్థానిక



పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ అర్చరీ పోటీలకు కెఎంఎస్ స్కూల్ విద్యార్థిని అభిలాష

ఒంగోలు, మేజర్‌న్యూస్ :
జాతీయ పాఠశాల క్రీడల్లో ఒంగోలు కృష్ణ మెమోరియల్ స్కూల్ విద్యార్థిని కొప్పోలు అభిలాష 7వ తరగతి ఆర్చరీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకి ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా కెఎంఎస్ స్కూల్ కరస్పాండంట్ ఐ.వసుంధురాదేవి, ప్రిన్సిపాల్ ఐ.లక్ష్మి జాహ్నవి విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు వారణాసిలో జరిగే జాతీయ పోటీలలో మన ఆంధ్రప్రదేశ్‌కి మెడల్స్ తేవాలని ఆశీర్వదించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మండల టిడిపి అధ్యక్షునిగా చేవూరి వాసురెడ్డి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు మండల టిడిపి అధ్యక్షునిగా సంతమాగులూరు కు చెందిన టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డిని అధిష్టానం అధ్యక్షునిగా ఎంపిక చేసింది 2019వ సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ విజయం సాధించిన తరువాత ఎంతోమంది సీనియర్ నాయకులు పార్టీని విడిచి వెళ్లిన చేవూరు వాసు రెడ్డి గొట్టిపాటికే జై కొట్టి మండలంలో పార్టీ అభివృద్ధికి వెన్ను దన్నుగా ఉంటూ వచ్చారు పదవుల కోసం ఆశించక పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసి మండలంలో పార్టీకి ఒక మూల స్తంభంగా పనిచేశారు మండలంలోని సీనియర్ నాయకులు సామాజిక వర్గాల సమీకరణ చేసిన అనంతరం పార్టీ అధిష్టానం చేపూరి వాసురెడ్డిని మండల అధ్యక్షునిగా ఎంపిక చేసింది మండల అధ్యక్షునిగా చేవూరి వాసు రెడ్డిని ఎంపిక చేయడంపై సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురు యాదవ్ అధిష్టానం ప్రతిభకు పట్టం కట్టిందని హర్షం వ్యక్తం చేశారు తన పై నమ్మకంతో పార్టీ అధిష్టానం పెట్టిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తన ఎంపికకు కృషిచేసిన మంత్రి గొట్టిపాటికి వాసు రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఇంకా టిడిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మోతాదు భాష ఏల్చూరు సొసైటీ చైర్మన్ నారదాసు శ్రీనుబాబు మోటుపల్లి వాసు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కీచక గురువులకు శిక్ష పడే వరకూ న్యాయ పోరాటం చేస్తాం: నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సింగరాయకొండ ఎస్సై మహేంద్ర సహకారం వల్లే పోక్సో కేసులో టీచర్ హాజరత్తయ్యకు గంటల వ్యవధిలో బెయిల్ వచ్చిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, క్రైమ్ నెంబర్ 174/25 పోక్సో కేసు సెక్షన్ల నమోదులో అనేక లోపాలున్నాయ న్నారు. 18సంవత్సరాల లోపు బాల బాలికలపై, ఆ బాల బాలికలకు నమ్మకమైన వ్యక్తులు అనగా, టీచర్లు, వైద్యులు,పోలీసులు, కుటుంబ సభ్యులు, బంధువులు లైంగిక వేధింపులకు పాల్పడినప్పుడు సెక్షన్ 9 వేయాల్సి ఉండగా, ఎస్ఐ క్రైమ్ నెంబర్ 174/25 కేసులో సెక్షన్ 9 వేయలేదన్నారు. సెక్షన్ 9 వేసుంటే, హాజరత్తయ్యకు బెయిల్ వచ్చే అవకాశం లేదన్నారు. హాజరత్తయ్యకు బెయిల్ రావడం కోసం సెక్షన్ 9వెయ్యలేదన్నారు. క్రైమ్ నెంబర్ 174/25 కేసునమోదు, విచారణ తీరుపై న్యాయపోరాటం చేస్తామని, హాజరత్తయ్య కేసులో ప్రజా సంఘాల న్యాయపోరాటం ఇప్పుడే మొదలైందన్నారు.

## కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థుల రక్తదాన శిబిరం




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువు7వ్యవసాయ విద్యార్థులు తమ అభ్యసనలో భాగంగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో రెండవరోజు ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో కళాశాల ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన, వ్యవసాయ కళాశాలలకు చెందిన సుమారు 200మంది విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజానికి ఆరోగ్యరక్షణకు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమని విద్యార్థులు రక్తాన్ని ఇవ్వడం అభినందనీయమని సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జి స్టెఫీ, ఒంగోలు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



పొదిలి, మేజర్‌న్యూస్:ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల కార్యక్రమం మండలం వారి పాలెం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గుంటూరు నాగిరెడ్డి, గుంటూరు పిచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐను సన్మానించిన టీడీపీ నాయకులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ సమయంలో తన భాద్యతను మరువకుండా, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి ప్రజలను రక్షించిన పుల్లలచెరువు ఎస్సై ఎల్.సంపత్ కుమార్ చేసిన అసాధారణ సేవలను జిల్లా అధికారులు ప్రశంసించారు. ప్రమాదకర పరిస్థితుల్లోనూ ప్రజల భద్రత కోసం చేసిన ఆయన కృషిని గుర్తించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తుఫాన్ సమయంలో చూపిన ధైర్యసాహసాలకు గుర్తింపుగా కలెక్టర్ రాజబాబు ఎస్సై సంపత్ కుమార్‌ను సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు ఆదివారం ఎస్సై సంపత్ కుమార్‌ను ప్రత్యక్షంగా కలిసి అభినందించారు. అనంతరం పార్టీ తరఫున ఆయనకు సన్మానం నిర్వహించారు. ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్క చేయని అధికారులే నిజమైన ప్రజాసేవకులని, సంపత్ కుమార్ అందించిన సేవలు మండలానికి గర్వకారణమని పోట్ల గోవిందు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో




మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, ఎంపీటీసి రాధాకృష్ణ, గజ్వల్లి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# రూ.6.90 కోట్లతో 20 కమ్యూనిటీ హాళ్లు







**మొదటి పేజీ తరువాయి** రూ.20 లక్షలతో నిర్మించిన బిసి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ సీఎస్ఆర్, దాతల ఆర్థిక సాయంతో నియోజకవర్గం లో 6.90కోట్ల నిధులతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన పీ4 పిలుపులో భాగమవుతున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అనేక పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తల్లో సీఎం చంద్రబాబు నింపిన విశ్వాసంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. యువతకు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా వైజాగ్ లో పారిశ్రామికవేత్తల సమావేశం జరిగిందని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తులో మన రాష్ట్రంలోనే ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. కొప్పెరపాడులో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థల సేకరణ జరిగిందని, సబ్ స్టేషన్ మంజూరు చేసామని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గ్రామాలలో గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మోటుపల్లి నుంచి కొప్పెరపాడు వరకు ఉన్న రోడ్డును జాతీయ రహదారిగా మార్చమని నివేదికలు పంపినట్టు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప రాణి, విద్యుత్ ఈ ఈ మస్తాన్ రావు, మండల అధ్యక్షులు రావూరి రమేష్, మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, కర్రీ వెంకట సుబ్బారావు, చింతల సహదేవుడు, గ్రామ సర్పంచ్ ఎనికపాటి కళ్యాణి శ్రీనివాసరావు, గొల్లపూడి ఆంజనేయులు, పూనాటి వసంత రామాంజనేయులు, పెంట్యాల సుబ్బారావు, యెనికపాటి కృష్ణమోహన్, వైస్ ఎంపీపీ ఎర్రం శ్రీనివాసరెడ్డి, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, గొట్టిపాటి కాజాస్వామి, ఉన్నం రవి, నూకతోటి వసంతరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేయి తడపాల్సిందే.. కాళ్లు అరగాల్సిందే!!

**మొదటి పేజీ తరువాయి** బాహాటంగానే విమర్శిస్తున్నారు. జిల్లా అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మద్రిపూడి తహసీల్దార్ కార్యాలయంపై ఇటీవల కాలంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి తహసీల్దార్ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలు సైతం ఎదుర్కొంటున్నారు. నిత్యం వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే రైతులకు అందుబాటులో లేకపోతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని సక్రమంగా ఉన్నప్పటికీ అడిగినంత ఇవ్వాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. మారుమాట లేకుండా అడిగినంత సమర్పించుకున్నప్పటికీ పనులు మాత్రం చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులను సైతం పక్కనపెట్టి నెలల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 990/1 సర్వే నెంబరులో గల పట్టా పొలాలకు పాస్ పుస్తకాలు మంజూరు కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే తహసీల్దార్ పట్టించుకోకపోవడంతో సంబంధిత రైతులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో బాధితులకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తహసీల్దార్ హైకోర్టు, సీసీఎల్ఏ ఉత్తర్వులను సైతం పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇటీవల కొంతమంది రైతులు తాము సాగు చేసుకుంటున్న పట్టా పొలాలకు పాసు పుస్తకాలు కావాలని దరఖాస్తు చేసుకుంటే, పాస్ పుస్తకాలు కావాలంటే కోర్టును ఆశ్రయించమని తహసీల్దార్ ఉచిత సలహా ఇస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తహసీల్దార్ కార్యాలయం పై ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరిపించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని మండల రైతులు కోరుతున్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన





కనిగిరి, మేజర్‌న్యూస్: చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం సేవా కార్యక్రమాలు, జాబ్ మేళా, వైద్య శిబిరాలు చేపడుతూ ప్రజల అవసరాలను తీరుస్తున్నారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, కొండా కృష్ణారెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, షేక్ జంషీర్ అహ్మద్, నంబల వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో జననీ చారిటబుల్ ట్రస్ట్, మేన్‌పవర్ మేనేజ్మెంట్ సర్వీస్ వారి సహకారంతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జాబ్ మేళా నిర్వహించారు. వెనుకబడిన ఈ క్షామ పీడిత ప్రాంతంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు 172 మంది హాజరు కాగా హీరో కంపెనీకి 120 మంది ఎంపికయ్యారు. ఉద్యోగానికి ఎంపికైన వారికీ మేన్ పవర్ మేనేజ్మెంట్ నుంచి శ్రీనివాసరెడ్డి ఆఫర్ లెటర్ అందజేశారు.



# దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలం పేరాలలోని ముట్టే వారి వీధిలో ఈనెల 8వ తారీఖున ఓ ఇంటిలో జరిగిన దొంగతనం కేసును చీరాల రెండో పట్టణ పోలీసులు చేధించారు. దొంగతనానికి పాల్పడిన విజయవాడకు చెందిన గుదే హరీష్ కుమార్ ను చీరాల బైపాస్ రోడ్డులోని హాయ్ రెస్టారెంట్ వద్ద ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రెండో పట్టణ సీఐ నాగభూషణం మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తేదీన చీరాల మండలం పేరాలలోని ముట్టే వారి వీధిలోని గుండా నరసింహారావు ఇంట్లో జరిగిన చోరీ కేసులో హరీష్ కుమార్ ను అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. నిందితుడు హరీష్ కుమార్ వద్ద నుండి నాలుగు లక్షల 65,000 నగదు తోపాటు 16 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లుగా మీడియా కు తెలిపారు. ఇంటి యజమాని గుండా నరసింహారావు చీరాల మార్కెట్ సెంటర్ లో పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ఈనెల 8వ తేదీన నరసింహారావు తన భార్యతో కలిసి ఇంటికి తాళాలు వేసి తెల్లవారుజామున ఫ్రూట్ షాప్ ను తెరిచేందుకు మార్కెట్ సెంటర్ కి వచ్చాడు. అయితే ఉదయం ఇంటిలో పని చేసేందుకు వచ్చిన పని మనిషి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటంతో ఇంటి యజమాని నరసింహారావుకు ఫోన్ లో సమాచారం అందించింది. హుటా హుటిన ఇంటి వద్దకు చేరుకున్న నరసింహారావు ఇంట్లోకి వెళ్ళి చూడగా ఇంట్లోని బీరువాను పగల కొట్టి ఆరు లక్షల విలువ గల నగదు, నగలను దొంగలు అపహరించుకు పోయినట్లుగా గుర్తించి టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేపట్టి చోరీకి పాల్పడిన హరీష్ కుమార్ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి చోరీకి పాల్పడిన ఆరు లక్షలవిలువ గల బంగారు ఆభరణాలు, నగదును రికవరీ చేయడం జరిగిందని టూ టౌన్ సీఐ నాగభూషణం తెలిపారు. ఈ కేసును చేదిం చడంలో ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని డిఎస్పి ఎండి మొయిన్ ప్రత్యేకంగా అభినందించారు.



## మంత్రిపాలెంలో పరుగు పందెం పోటీలు

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మంత్రిపాలెంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఆదివారం మంత్రిపాలెం శాఖా గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గెలుపొందిన వారికి మంత్రిపాలెం పిఎసీఎస్ డైరెక్టర్ ఆవుల రవీంద్ర బహుమతులందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జొన్నా బ్రహ్మేంద్ర, గ్రామ పంచాయితీ 6వ వార్డు సభ్యులు ఎం. కిషోర్‌బాబు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ గ్రంథాలయ వారోత్సవం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 3 వ రోజున ప్రముఖులు అయ్యంకి వెంకటరమణయ్య , ఎస్సార్ రంగనాథన్ , పాతూరి నాగభూషణంను పాఠకులు,విద్యార్థులు స్మరించుకోన్నారు. వారి చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు.గ్రంథాలయ ఆవరణలో విద్యార్థులకు ఖో ఖో ,వీల్ ఛైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి టి వి రమణమ్మ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చిట్టి రాజు బుర్ల శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాం చిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆది వారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్ర హాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచా మృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనం తరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాల లతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవ స్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూర హారతులు ఇచ్చారు. అదేవిధంగా ఈఓ శ్రీగిరిరాజ నరసిం హబాబు మాట్లాడుతూ దేవస్థానం నందు నిర్వహించే కార్తీకమాస మాహాపుష్పయాగం ఏర్పాట్లు భక్తులకు ఇబ్బందులు లేకుండా చేసిన ట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మాహా పుష్పయాగం తిలకించి స్వామివారి తీర్థప్రసా దాలు స్వీకరించగలరని ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఓ శ్రీగిరిరాజ నరసిం హబా బు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, పలు వురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## గృహ నిర్మాణ లబ్ధిదారులను సర్వే చేయాలి

నగరం, మేజర్ న్యూస్: ఆవాస్ ప్లస్ 2024 సర్వేయర్లు ఈనెల 25వ తేదీలోపు సర్వే పూర్తిచేయాలని స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్, ఇంజనీరింగ్ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ 2029వ సంవత్సరం లోపు గృహ నిర్మాణం చేసేందుకు సిద్ధంగా ఉన్న లబ్ధిదారులను సర్వే చేయాలని, ఈ పథకం క్రింద నమోదైన వారినే రాబోయే రోజుల్లో గృహ నిర్మాణ పథకంలో పరిగణిస్తారన్నారు. పూరిల్లు గల లబ్ధిదారులు తమ ఇంటికి సంబంధించిన పత్రాలు, రైస్ కార్డు, కుటుంబ సభ్యులందరి ఆధార్‌కార్డులు, భార్యాభర్తల బ్యాంక్ అకౌంట్, కుటుంబ సభ్యుల ఉపాధి హామీ పథకం కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జిరాక్స్ కాపీలతోపాటు దంపతుల రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు రెండు ఇవ్వాల్సి వుందన్నారు. కార్యక్రమంలో స్థానిక హౌసింగ్ ఎఇ రాజ్‌కుమార్, వెల్ఫేర్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి సన్నిధిలో దారపనేని పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నడి ఒడ్డున వెలసి ఉన్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం దేవస్థానానికి చేరుకున్న దారపనేని అయ్యప్ప స్వామికి నైవేద్యం సమర్పించారు. పూజల అనంతరం మాలధారుల కోసం నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు స్వయంగా అందజేసి సేవచేశారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, గుత్తి రాజా, కావిటి సుబ్బయ్య, జాజం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి మిరియం రామారావు విరాళం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం నారాయణస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి చిలంకూరు గ్రామానికి చెందిన మిరియం రామారావు కుటుంబం ఆదివారం విశేషంగా విరాళం అందించింది. మిరియం రామారావు సతీమణి పార్వతి, కుమారుడు వెంకట కిషోర్ బాబు, కోడలు మానస నారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థాన ఈవో గిరిరాజు నరసింహాబాబు, దేవస్థాన కమిటీ చైర్మన్ కొమ్మినేని ఆదినారాయణలకు రూ.40వేలు విరాళాన్ని సమర్పించారు. దైవసేవలో భాగస్వాములు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. దాతల సేవాభావాన్ని దేవస్థాన అధికారులు అభినందించారు.




## కళాశాల అభివృద్ధికి అవిరళ కృషి: ఎస్ఆర్‌కె ప్రసాద్

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ఆర్టీఈ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్ నాల్గవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. విద్యా రంగంలో చోటుచేసికొన్న నూతన పరిస్థితులకు అనుగుణంగా కళాశాలను తీర్చిదిద్దేందుకు ఎస్ఆర్‌కె ప్రసాద్ అవిరళ కృషి చేశారని పలువురు వక్తలు మాట్లాడారు. ఆదివారం కళాశాలలో నిర్వహించిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ ఎస్ఆర్‌కె ప్రసాద్ ఆశీస్సులతో కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రేపల్లె ఎంసీఏ క్యాదర్శి పరుచూరి శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ పి. శ్రీనివాసరావు, డాక్టర్ ప్రకాష్‌బాబు, ప్రసన్నబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫోర్డ్ ఐఐటీ, మెడికల్ అకాడమీ కళాశాల వార్షికోత్సవం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బిఆర్ ఆక్స్ఫోర్డ్ ఐఐటీ, మెడికల్ అకాడమీ కళాశాలలో రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జబర్దస్త్ కమీడియన్ నూకరాజు, శాంతిశ్వరూప్‌లు పాల్గొని పిల్లలను, కనిగిరి ప్రజలను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు పాల్గొని పిల్లలు చదువుతో పాటు క్రమశిక్షణతో నడుచుకొని మెలిగితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. వీరితో పాటు కరస్పండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ షేక్ షియాజ్, బాలభాస్కర్ నరేంద్ర, కనిగిరి కాలేజీ డైరెక్టర్ పగడాల రాంబాబు పాల్గొని పిల్లలను ఉత్సాహపరిచారు.

## బైబిల్ పరీక్ష నవంబర్ 30న



చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : చిన్నగంజాం మండలంలోని అంబే ద్కర్ నగర్ పెద్ద చర్చి వద్ద నవంబర్ 30 ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు బాపట్ల, ప్రకాశం జిల్లాల స్థాయి బైబిల్ పరీక్ష జరుగనుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు. పేరు నమోదు కోసం 9849714691ను సంప్రదించవచ్చని నిర్వాహకులు బ్రదర్ మేకల మేషక్ బాబు తెలిపారు.

# సైక్లోన్ డ్యూటీకి బెటర్ ఫైటర్ అవార్డు అందుకున్న ఇంజనీర్ అసిస్టెంట్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల మందా తుఫాన్ ప్రభావంతో సచివాలయం సిబ్బందికి విధులు నిర్వహించగా అందులో కొంతమంది పేర్లను జిల్లా కలెక్టర్‌గా పంపించగా ఈ మండలంలో 15 మంది పేర్లు ఎంపిక చేసుకున్నట్టు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ తెలిపారు. అయితే కష్టపడి పని చేసిన వాళ్ళకి ప్రభుత్వం గుర్తిస్తుందని మరోసారి గుర్తు చేశారు. ఈ అవార్డు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తీసుకోవడం తను గర్వకారంగా ఉందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ తెలిపారు.




# భారీ పరిశ్రమలతో యువతకు ఉపాధి

## విశాఖ సిఐఐ సమ్మిట్‌తో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు

## సీఎం చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్రం అభివృద్ధి పరుగులు

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విశాఖలో రెండు రోజులు జరిగిన సిఐఐ సిమ్మిట్ – 2025తో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా పలు విషయాలు మాట్లాడారు. రెండు రోజుల ఫలితాల్లో రాష్ట్రానికి రూ 13 లక్షల కోట్ల పైగా పెట్టుబడులు, 16 లక్షల యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. గత వైసీపీ ప్రభుత్వంలో కొత్త కంపెనీలు తీసుకురావటం అలా ఉంచి, ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు తరిమారు. ఇప్పుడు సిఐఐ సమిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు, ఉద్యోగాలు, అభివృద్ధిలో ముందడుగు వేస్తోంది. ఈ విజయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి లోకేష్ నేతృత్వం కీలకం. చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి దృఢమైన దారిని చూపుతూ, పెట్టుబడులు, ఉద్యోగాలు, ఇన్నోవేషన్‌పై ఫోకస్ చేసి, ఆంధ్రప్రదేశ్‌ను వ్యాపార కేంద్రంగా రూపొందించారు. లోకేష్ సిఐఐ సమ్మిట్ వేదికను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, కంపెనీలతో నేరుగా చర్చలు జరిపి, కొత్త పెట్టుబడులను రాష్ట్రానికి రావడానికి ఎంతో కృషి చేశారు. ప్రతి అవకాశాన్ని ఫలితాలుగా మార్చడంలో లోకేష్ కష్టం స్పష్టంగా కనిపించిందని దామచర్ల జనార్దన్ అన్నారు.

# రాష్ట్ర దిశను మార్చేలే విశాఖ సిఐఐ సమ్మిట్

## సీఎం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో మళ్లీ ట్రాక్‌పైకి అభివృద్ధి

## ఒక్కరోజుకు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల వరద: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేస్ పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సిఐఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్‌పై గ్లోబల్ దృష్టి కేంద్రీకరించిందని పేర్కొన్నారు. పెట్టుబడులకు ఏపిని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారని తెలిపారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా గైడ్ చేశారని తెలిపారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూకట్టాయని చెప్పారు. ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెట్టుబడులకు అనుమతులు వేగంగా ఇవ్వడం ఆకర్షణగా చెప్పారు. భారీ ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకొని పెట్టుబడుల వర్షం కురిపించడం చంద్రబాబు, లోకేష్‌కి పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజన్‌ను చూపారని వెల్లడించారు. 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యమని తెలియజేశారు.

# కృష్ణా వెస్ట్రన్ డెల్టాకు మరమ్మతులు

## తుపాను వరదలతో 67 చోట్ల గండ్లు

## ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలతో స్పందించిన యంత్రాంగం

## కుంకలమర్రు తిమ్మసముద్రం వరకు గండ్లు పూడ్చివేత

## శరవేగంగా ఉపకాలువల గండ్లు పునరుద్ధరణ పనులు

## ప్రధాన కాలువకు నీటిని విడుదల చేసిన అధికారులు




పర్చూరు, మేజర్‌న్యూస్: మొంథా తుపాను ప్రభావంతో పర్చూరు నియోజకవర్గంలోని కృష్ణా వెస్ట్రన్ డెల్టా (కొమ్మమూరు) కాలువల్లో ఏర్పడిన గండ్ల పూడ్చివేత పనులను నీటిపారుదల శాఖ యుద్ధ ప్రాతిపదికన చేపట్టింది. నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో అధికారులు ప్రధాన కాలువ నుంచి ఉప కాలువల వరకు శరవేగంగా మరమ్మతులు కొనసాగిస్తున్నారు. మొత్తం 67 ప్రాంతాల్లో గండ్లు ఏర్పడగా, వాటి పూడ్చివేత కోసం రూ3.54 కోట్ల విలువైన ప్రతిపాదనలను శాఖ సిద్ధం చేసింది. ఇవి అత్యవసర పనులుగా గుర్తించిన అధికారులు ఇప్పటికే మేథోవ్య వంతెన కింద, కుంకలమర్రు, కారంచేడు, సాకి, స్వర్ణ, సంతరావూరు, తిమ్మసముద్రం వరకు ప్రధాన కాలువలో వచ్చిన గండ్లను నింపే పనులను వేగంగా పూర్తి చేస్తున్నారు. ఇదే సమయంలో, శాశ్వత పరిష్కారం కోసం రూ.6 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలంటూ ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు పంపినట్లు నీటిపారుదల అధికారులు తెలిపారు. ఉపకాలువల్లో కూడా పునరుద్ధరణ పనులు వేగవంతం చేయడంతో రైతులకు నీటి సరఫరా నిరవధికంగా కొనసాగుతున్నది. ప్రధాన కాలువ మరమ్మత్తులు పూర్తవడంతో కొమ్మమూరుకు నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరితగతిన స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సూచనలతో పంటకాలంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు అవకాశం కలిగిందని యంత్రాంగం పేర్కొంది.











గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ పర్యటనలో భాగంగా ఆదివారం ముంబయిలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించిన కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు






# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల ప్రజా వేదిక ప్రజాదర్బార్ అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారి సమస్యల పరిష్కారానికి తామున్నామంటూ ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న అర్జీ రూపంలో తమకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అధోగతి పాలయ్యిందన్నారు. ప్రభుత్వం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహా యాదవ్, పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న శిద్ధా రాఘవరావు దంపతులు

ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ఆదివారం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారి కుంకుమ పూజలు నిర్వహించారు. దేవస్థానం అధికారులు, వేదపండితులతో కలసి శిద్దా రాఘవరావు దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దర్శనం అనంతరం దేవస్థానం అధికారులు, అర్చకులతో కలసి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులకు వేద ఆశీర్వచనంతో స్వామి వారి, తీర్ధ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.





# ఘనంగా కాపు కార్తీక వన సమారాధన

బాపట్ల, మేజర్‌న్యూస్: గత పది సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న కాపు కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం సూర్యలంక లో జరిగింది. ఈ సభకు కాపు సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అధ్యక్షా వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నం సతీష్ ప్రభాకర్, మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం హాజరయ్యారు. ముఖ్యఅతిథి లక్ష్మీకాంతంమాట్లాడుతూ బాపట్లలో అన్నం సతీష్ ప్రభాకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు రాష్ట్రంలో అన్ని ప్రదేశాలలో కాపు కులస్తులు ప్రతి కార్తీక మాసంలో వనసమారాధనా నిర్వహిస్తుంటే ఒక బాపట్లకే ప్రత్యేకత ఉంది గత పది సంవత్సరాలుగా అన్నం



సతీష్ ప్రభాకర్ నాయకత్వంలో వందల మంది విద్యార్థులకు కార్తీక మాస వన సమారాధనలో లక్షల రూపాయలు నిధులను స్కాలర్షిప్ గా ఇవ్వడం సంతోషం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి రాష్ట్ర మాజీ సైనిక సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ దాతల సహకారమే కాకుండా అన్నం సతీష్ ప్రభాకర్ సహకారంతో అక్షరాల 23 లక్షల రూపాయలు రొక్కన్ని ప్రతిభా పురస్కారాల పేరుతో కాపు విద్యార్థిని విద్యార్థులకు అందించడం స్ఫూర్తిదాయకమని కొట్టాడారు. ఈ సభలో 564 మంది కాపు విద్యార్థులకు కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో 23 లక్షల రూపాయల స్కాలర్షిప్ పంపిణీ మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం అన్నం సతీష్ ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది.



## విశ్వ బ్రాహ్మణుల కార్తీక వన సమారాధన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వరస్వామి శివాలయం ఆవరణలో ఆదివారం బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా బనాల నాగేశ్వరావు ( కొరిశపాడు ) , అధ్యక్షులుగా ఫనిదపు శ్రీనివాసచార్యులు ( బొల్లాపల్లి ), ప్రధాన కార్యదర్శిగా సన్నమూరి శ్రీనివాసరావు ( కర్లపాలెం ) , ఉపాధ్యక్షులుగా పూసపాటి సాంబశివరావు ( ఖాజీపాలెం ), వర్కింగ్ ప్రెసిడెంట్ గా ముదినా నాగబాబు ( కర్లపాలెం ), రావూరి చందు ( రేపల్లె ), మధుసూదనరావు (బాపట్ల ), యువజన సంఘ అధ్యక్షులుగా కదలి లక్ష్మణాచారి ( చీరాల ), మహిళా అధ్యక్షులుగా కొలకలూరి భారతీదేవి ( అద్దంకి ) లను ఎన్నుకున్నారు.అనంతరం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు జిడుగు వెంకటేశ్వర్లు,శ్రీనివాసరావు, గాంధీ,సుదా తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి

బాపట్ల మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆదివారం ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు.కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన నిరుపేద కూలి లుక్క అంకమ్మ వంట చేసే క్రమంలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో మహిళకు గాయాలు అయ్యాయి.బాధిత మహిళకు ఆదివారం ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు శ్రీరాం సునీల్ మాట్లాడుతూ యా ఓజలి గ్రామానికి చెందిన మహిళకు మంటలు అంటుకుని తీవ్రగాయాలైయని సదరు మహిళకు తమ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశామన్నారు.బాధిత మహిళకు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలన్నారు. తమ వంతు సహాయాన్ని అందించామని, తమ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణ రాజు,సభ్యులు కోళ్లపూడి కుమార్, బొగ్గవరపు శివ, యాశం రాజా రమేష్, నరాలశెట్టి నాగరాజు, సుబ్బారావు,పెద్దమళ్ళు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ



రేపల్లె, మేజర్‌న్యూస్: నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజు ఆదివారం నిర్వహిస్తున్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రేపల్లె కార్యదర్శి ఎం.సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. సెలవు దినాలలలో విద్యార్థులను ప్రత్యేక తరగతులు అని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం మౌంట్ పోర్ట్, ఆర్కే మోడల్, రాఘవ వివేకానంద పలు పాఠశాలలు,శ్రీ చైతన్య కాలేజ్ నిబంధనలకు విరుద్ధంగా ఆదివా రము సెలవు రోజులు తరగతులు నిర్వహించగా ఎస్ఎఫ్ఐ నేతలు అక్కడకు చేరుకుని విద్యార్థుల ను పంపివేశారు. అనం తరం చర్యలు తీసుకోవ లసిన విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నేతలు పలు విద్యాసంస్థల వద్ద నిరసన తెలిపారు. ఈసం దర్భంగా ఎస్ఎఫ్ఐ రేపల్లె కార్యదర్శి ఎం.సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ ర్యాంకుల కోసం సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు అని విమర్శించారు. ఈకార్యక్రమంలో సహాయ కార్యదర్శి వై.నవీన్, ప్రశాంత్, సంజయ్, సుమంత్, శరత్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్షర శిల్పి రామోజీరావుకు అక్షర నివాళి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కాకతీయ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం రామోజీరావుకు 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో రామోజీరావు 90వ జయంతి వేడుకలు సేవా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించారు సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ముప్పలనేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ తెలుగు పత్రిక రంగంలో రామోజీరావు తిరుగులేని సిల్పి అని కొనియాడారు.కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ అధ్యక్షులు ముప్పల్నేని శ్రీనివాసరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇనగంటి గాంధీ, ఇనగంటి అమర్, ఆకురాతి రాజేశ్వరి, ఆచంట అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ న్యాయవాదిగా కర్రా ప్రతాప్



రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజం పట్ల అవగాహన కలిగి సేవ చేయడానికి న్యాయవాది కర్రా ప్రతాప్ ముందుంటారని వేము సాహితీ సాంస్కృతి సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ వేము వందనం అన్నారు. ఆదివారం చెరుకుపల్లి లోని ఐఆర్ఇఎఫ్ కళాశాల ప్రాంగణంలో వేము సాహితీ సాంస్కృతిక సేవ సంస్థ రజితోత్సవ వేడుకల సందర్భంగా వివిధ రంగాలలో ఉత్తమ సేవలు చేసిన వ్యక్తులను గుర్తించి వారికి ఉత్తమ అంబేద్కర్ జాతీయ స్థాయి జీవన సాఫల్య పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా వి.ఎస్.ఎస్.ఎస్.ఎస్ సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ వేమువందనం మాట్లాడుతూ వివిధ రంగాలలో ఉత్తమ సేవలు చేసిన వ్యక్తులను గుర్తించి వారికి ఉత్తమ అంబేద్కర్ జాతీయ స్థాయి జీవన సాఫల్య పురస్కారాలను అందచేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఉత్తమ న్యాయవాదిగా కర్రా ప్రతాప్ ని ఎంపిక చేసి మెమొంటో దృశ్యాలు వాళ్లతో సన్మానించడం జరిగినది అలాగే వివిధ సాహితీ సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహించి అందులో విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. మహారాష్ట్ర మాజీ డిజిపి దేవరపల్లి కనక రత్నం మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో సాంస్కృత కార్యక్రమాలు ఏ విధంగా సమాజానికి దోహద పడతాయో ఉన్నతమైన స్థానాలు అధిరోహించాలంటే విద్య వల్లనే సాధ్యమవుతుందని అదొక్కటే మంచి మార్గమని మహానుభావులు నెల్సన్ మండేలా కూడా ఇదే విషయం చెప్పారని విద్యార్థులకు, అవార్డు గ్రహీతలకు వివరించారు.



## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సర్వసభ్య సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల సూర్యలంక రోడ్ లోని నగరవనం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సర్వసభ్య సమావేశం ఆదివారం కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి చల్లపల్లి రథసారథులు డాక్టర్ డి రామకృష్ణ ప్రసాద్ డాక్టర్ పద్మావతి దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉద్యమ స్ఫూర్తి గురించి విపులంగా వివరించారు. బాపట్ల మానవతా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు ప్రశంసనీయమని పట్టణంలోని బృందావన స్మశాన వాటిక అభివృద్ధికి మానవతా దృక్పథంతో చేస్తున్న కృషిని మంచి కార్యక్రమాలను ప్రశంసనీయమని వారి కృషికి ఆకర్షితులై బాపట్ల బృందావనం స్మశాన వాటిక అభివృద్ధి నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. కార్యక్రమంలో గోరంట్ల శాంతారావు పొంగులూరు ఎర్రి ప్రసాద్ ఉపాధ్యక్షులు అల్లాడి రవికుమార్ గురజాల శ్రీనివాసరావు వంకాయలపాటి హరిబాబు సంయుక్త కార్యదర్శి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళులు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగంజాం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథపాలకుడు అలహరి మహన్ లక్ష్మీ నరసింహా చార్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఇందులో గ్రంథాలయ ఉద్యమకారులు పద్మ అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, ఎస్ఆర్ రంగనాథన్‌లకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు "చదవడం మాకిష్టం" కింద నీతి కథలు చదివిస్తూ పుస్తక పఠన ప్రాముఖ్యత వివరించారు. పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు: ఎస్సై



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: తూర్పు గంగవరంలో ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు తన సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు.వాహనాలు నడుపుతున్న మైనర్లు గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ పిల్లలకు వాహనాలు నడపడానికి అనుమతి ఇవ్వకూడదని, అలాంటి అనుమతితో ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులూ చట్టపరంగా బాధ్యులవుతారని వారికి హెచ్చరికలు జారీ చేశారు. ఇది మొదటి తప్పిదంగా పరిగణించి హెచ్చరించి వదిలేస్తున్నామని, ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకూడదని సూచించారు.అదేవిధంగా హెల్మెట్ లేని వాహనదారులకు ,ఓవర్ స్పీడ్, అపోజిట్ డ్రైవింగ్, సరైన పత్రాలు లేని వాహనాలపై కూడా కౌన్సెలింగ్ నిర్వహించారు.

## విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం పరుగు పందెం, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణయతగా ఆర్. కళ్యాణ్ వ్యవహరించారు.ఈ పోటీలను గ్రంథాలయ అధికారి ఏ శివాజీ గణేషన్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ చెందిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దాతృత్వానికి ప్రతిరూపం దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ అన్నదాన కార్యక్రమం మహోత్సాహంగా జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి ప్రధాన దాతగా నిలిచిన కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, శ్రీమతి పద్మ, తేజ కృష్ణ, చైతన్య కృష్ణతో పాటు దారపనేని కుటుంబానికి చెందిన యేలూరి విజయ్ చంద్రబాబు, సావిత్రి, కుమార్తె వెంక టకీర్తి కుటుంబ సభ్యులు విశేష ఆర్థిక సహకారం అందించారు. అయ్యప్ప, శివ, వెంకటేశ్వర, ఆంజనేయ స్వాములకు ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి, గోరుగంతుల సిద్దు స్వామి వేదఘోషలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం దారపనేని చంద్రశేఖర్‌కు స్వామివారి పూలమాల, పవిత్ర చిత్రపటాన్ని బహుకరించి శేఖర్ సేవాభావాన్ని అభినందించారు. దేవస్థానం గౌరవాధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డితో కలిసి దారపనేని కుటుంబ సభ్యులు మాలధారణ స్వాములకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ గుత్తి వెంకటరాజు, కావిటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శాశ్వత అన్నదాన కార్యక్రమం నిలబడటానికి దారపనేని చంద్రశేఖర్ అందిస్తున్న సహకారం అద్భుతం అన్నారు. ప్రతి సంవత్సరం 60 రోజులపాటు అన్నదానం సాగడానికి శేఖర్ భారవహించిన బాధ్యత అపూర్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, తిరివీధి హజరత్, ఓగూరి నరసింహారావు, కంబాల రోశయ్య స్వామి, వాయునేని మాల్యాద్రి, యడవల్లి వెంకటరెడ్డి, జాజం హరికృష్ణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు శుభాకాంక్షలు: పోట్ల గోవిందు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు స్థానిక జర్నలిస్టులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి మీడియా చేస్తున్న సేవ అపారమని పేర్కొన్నారు. సామాజిక సమస్యలను వెలుగులోకి తెచ్చే ప్రతి రిపోర్టర్ నిజానికి ప్రజల గొంతు అని ప్రశంసించిన గోవిందు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా సహకారం ఎప్పటికీ గుర్తుండిపో తుందని అన్నారు. నిజాయితీగా, నిష్పక్షపాతంగా వార్తలను ప్రజలకు అందించే విలువైన పాత్రను మీడియా నిర్వర్తిస్తున్నదని అభినందించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



## గ్రంథాలయంలో మ్యూజికల్ చైర్స్ పోటీలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో విద్యా ర్థులకు మ్యూజికల్ చైర్స్ పోటీని ఆదివారం నిర్వహిం చారు. వారం రోజులు నిర్వహించే పలు సాంస్కృతిక కా ర్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు ముగింపు రోజున బహుమతులు అందజేస్తారని గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్నా క్స్ పంపిణీ చేశారు.



## విద్యార్థులకు ఆటలు పోటీలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బీసీ హాస్టల్ విద్యార్థులను ఆదివారం ఆటల పోటీలు నిర్వహించినట్టు గ్రంథాలయ పాలకురాలు లక్ష్మీనరసమ్మ తెలిపారు. మూడవరోజు గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పితామహులైన స్వర్గీయ ఎస్.రంగనాథన్ వెంకటరమణయ్య, పి.నాగభూషణం తదితరులు ప్రముఖులకు నివారణ అర్పించారు. గ్రంథాలయ కోసం వారు చేసిన త్యాగాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ప్రతి విద్యార్థులు గ్రంథాలయాన్ని అలవాటు చేసుకోవాలని పుస్తకాలు పత్రికల ద్వారా కొన్ని కొత్త విషయాలను కూడా తెలుసుకుంటారని మరోసారి గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ రంగ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులు




ఉలవపాడు, మేజర్ న్యూస్: ఈ నెల 30న సిపిఎం ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాల పరిధిలోని సిపిఎం పార్టీ సభ్యులకు, సానుభూతి పరులకు రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ ఆదివారం తెలిపారు. కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ మండలంలోని కరేడు పిటిపి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రతిరోజు పని కల్పించి, కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో గౌస్‌బాషా, ఇందిరావతి, సాదు చెన్నకేశవులు, జాన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పరిపాలనే బీహార్ ఎన్నికల విజయం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధనకు దేశ పాలనలో ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న విధానాలు చూసి ఎన్డీఏ కూటమిని గెలిపించారని త్రిపురాంతకం మండల పార్టీబిజెపి అధ్యక్షులు సముద్రాల ముని మల్లికార్జున రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేశ ప్రగతికి అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలు అమలు చేస్తున్న విధానం దేశ ప్రజలు గుర్తించి బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించారని ఆయన అన్నారు. న రేంద్ర మోడీ దేశభక్తికి ప్రజలు ఆయన పట్ల ఆయన పాలన పట్ల ఎల్లప్పుడూ ఎన్డీఏ కూటం వైపు ఉంటారని ఆయన అన్నారు మండల బిజెపి పార్టీ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల ముని మల్లికార్జున రావు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొండ్రు పిచ్చయ్య మండల పార్టీ మాజీ అధ్యక్షులు నలబోతుల వీరాంజనేయులు మండల పార్టీ నాయకులు వయూరి నరసింహారావు సముద్రాల రామకృష్ణ అన్నా గురునాథం తదితరులు సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు.

## వైసిపి యూత్, ఆర్టీఐ ప్రతినిధులకు అభినందనలు





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: వైసీపీ మండల యూత్ కమిటీ ఉపాధ్యక్షుడుగా యం.శ్రీనివాసులు(డాన్ శ్రీను) మండల ఆర్టీఐ అధ్యక్షుడుగా మన్నేపల్లి వెంకటరవి నియమితులైన సందర్భంగా మండలంలో పలువురు అభిమానులు శ్రీను, రవిలకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. మండల వైసిపి యూత్ కమిటీ ఉపాధ్యక్షుడుగా నియమితులైన యం.శ్రీను మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల స్థాయిలో యూత్ ఉపాధ్యక్షుడుగా నియామకానికి సహకరించిన వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణకు అదేవిధంగా మండల వైసిపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వైసిపి అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని అన్నారు. అదేవిధంగా మండల ఆర్టీఐ వింగ్ అధ్యక్షుడుగా నియమితులైన మన్నేపల్లి వెంకటరవి మాట్లాడుతూ అధికార ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ నాయకులు, కార్యకర్తల సలహాలు సూచనల తీసుకుని వైసిపి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా యం.శ్రీనివాసులు, యం.వెంకటరవిలకు పలువురు నాయకులు వైసిపి శ్రేణులు, అభిమానులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కనిగిరి మండల వైయస్ఆర్‌సిపి అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో జమ్మలమడక పంచాయతీ గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాశం కొండయ్య, నియోజకవర్గం డాక్టర్ల అధ్యక్షులు ఆవుల కృష్ణ రెడ్డి, మర్తల వెంకటేశ్వర్లు, ద్వారశిల సేసిరెడ్డి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్ర రెడ్డి, మితికాల తిరుపతయ్య బత్తుల నాగయ్య బత్తుల ఆనంతయ్య మితికాల నరసింహులు ,బత్తుల చిన కొండయ్య, మితికాల శ్రీను యాదవ్, మితికాల వీరయ్య, పాశం మాలకొండయ్య నల్లడిమ్మి వెంకటరెడ్డి, దుద్దేల కోటిరెడ్డి ,నల్లడిమ్మి నరిసిరెడ్డి, నల్లడిమ్మి నారాయణ, బత్తుల రమణయ్య, పాశం చిన వెంగయ్య, నల్లడిమ్మి మహీంద్రా, మల్లు వెంకట నారాయణ, పల్లా కోటయ్య, దాసరి చిన వెంగయ్య, పోతుల రత్నం, దాసరి ఇమ్మానేయులు, కుమ్మరికుంట గురవయ్య, నవీన్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా పద్మశాలి సంఘం వార్షిక వనభోజనాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పద్మశాలి వనభోజనాలు విజయవంతంగా నిర్వహణ పద్మశాలి సంఘం ప్రతీ ఏడాది నిర్వహించే వార్షిక వనభోజనాలు ఈ సంవత్సరం ఆదివారం శ్రీ వేమూరి లక్ష్మణ కళ్యాణ మండపంలో ఉత్సాహపూర్వకంగా, భారీ స్థాయిలో నిర్వహించారు. ఉదయం 9:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి సంఘానికి చెందిన కుటుంబాలు, పెద్దలు, యువత, పిల్లలు వందల సంఖ్యలో హాజరై ఆహ్లాదకర వాతావరణంలో పాల్గొన్నారు. శ్రీ కావతరపు బాలకృష్ణ నేతృత్వంలో కార్యక్రమ కమిటీ ప్రతి ఏర్పాటును ఎంతో శ్రద్ధతో నిర్వహించడంతో ఈ వనభోజనాలు పండగ శోభను సంతరించుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన పెద్దలు గోలి తిరుపతి రావు, గుట్టంటి లక్ష్మీ నారాయణ, మాచెర్ల సుబ్రహ్మణ్యం, నల్లి మోహన్ శెట్టి, గుద్దంటి అంజనేయులు, గుర్రం నాగేశ్వర రావు నిర్వాహకుల కృషిని అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, తోడ్పడిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహం, ఐక్యతతో ఈ సంప్రదాయాన్ని కొనసాగించనున్నట్లు పద్మశాలి సంఘం వెల్లడించింది.



## రామిరెడ్డి సొంత నిధులతో కొళాయిలు ఏర్పాటు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామగోపాలపురం పంచాయతీలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి రామిరెడ్డి కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర తన సొంత నిధులతో దాదాపు ఒక లక్ష రూపాయల ఖర్చుతో 40 ఇళ్ళకి త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా ఇంటిఇంటికి కొళాయి వేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు కెలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి మీనిగా కాశయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు బొబ్బ రమణ రెడ్డి, మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర రెడ్డి, కెఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపతి సతీష్‌కి అభినందనలు వెల్లువ

### కొండెపి కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా ఏడాది పూర్తిపై సంబరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కొండెపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా దిగ్విజయంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.శశికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శ్రీపతి సతీష్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ నా చిన్న కుమారుడు శ్రీపతి సతీష్ విద్యార్థి దశ నుండే నా వెంట తిరిగి పార్టీలో చురుకైన పాత్ర పోషించాడని, ప్రొఫెషనల్ స్టూడెంట్ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా ఉమ్మడి ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికై ఢిల్లీ స్థాయిలో అవార్డులు తీసుకున్నాడు. మూడుసార్లు రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగాడని, ఇప్పుడు కొండేపి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా దిగ్విజయంగా సంవత్సరం పూర్తి చేసుకున్నాడని రాబోవు రోజుల్లో కూడా పార్టీకి మరింత చురుకుగా సేవలు అందించాలని కోరారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మార్కాపురం, మేజర్‌న్యూస్:58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు శాఖా గ్రంథాలయం మార్కాపురం నందు నిర్వహించారు. తేదీ 16 11 2025న విద్యార్థిని విద్యార్థులకు సీనియర్స్ విభాగము జూనియర్స్ విభాగము లకు పాటల పోటీలు నిర్వహించారు. ఈ పాటల పోటీలను ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఎఫ్ఎస్సి కార్యదర్శి అయినటువంటి జీవి శివారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగినది ఈ పాటల పోటీలకు జడ్జిలుగా గుంట్ల నాగదివ్య వావిచెర్ల సుభాషిని ప్రమీల నిర్వహించారు. ఈ పాటల పోటీల కు జడ్పీహెచ్ స్కూల్ బాయ్స్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ గర్ల్స్ ఓం సాయి వికాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు అన్ని ప్రోగ్రాము ఇన్చార్జి రిటైర్డ్ గ్రంథ పాలకుడు డివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఇమాన్యుల్ పార్వతి పాల్గొన్నారు.

## సిఐ సతీష్‌ను చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



దర్శి మేజర్‌న్యూస్: సీఐ సతీష్‌ను చంపిన వారిపై కఠినచర్యలు తీసుకో వాలని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసులు కోరారు. సీఐ సతీష్ హత్యను శాలివాహన రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసులు ఖడించారు. శాలి వాహన కుల బాంధవుడు సిఐ సతీష్‌ని అతికిరాతకంగా హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, నిజాయితీగల ఆఫీసర్ సతీష్ గత వైసీపీ గవర్నమెంట్ లో తిరుపతి పరకామణి కేసులో నిజాన్ని నిక్కచ్చిగా సాక్ష్యం చెప్పడానికి సతీష్ సిట్ అధికారులకు ముందుకు గుంతకల్ రైల్వే స్టేషన్ నుండి ట్రైన్ బుక్ చేసుకుని తిరుపతికి బయలు దేరాగా మార్గమధ్యంలో సతీష్‌ండు చంపే రైల్వే ట్రాక్ మీద పడేయటం దారుణం అని అన్నారు. దీనిపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాడపాకుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణలో అన్నా, జంకె



మార్కాపురం, మేజర్‌న్యూస్:ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని 22, 23వ బ్లాక్‌ల నందు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు.





# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు: డాక్టర్ యగ్నిక్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాపురం గ్రామం సమీపంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యగ్నిక్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆదివారం సందర్శించి విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పి.యగ్నిక్ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థులందరికీ పరీక్షలు చేసి వైద్య పరీక్షలు చేసి మందులను పంపించేసామన్నారు. మధ్యాహ్న భోజనాన్నికి వండిన అన్నము, కూరలను, వంటగదిని పరిశీలించామన్నారు. నీరు నిల్వ ఉన్నచోట దోమల మందు పిసికారి చేయించామన్నారు. బీజింగ్ పౌడర్ చెల్లించి మలేరియా జ్వరాలు వచ్చిన విద్యార్థు అందరికీ వైద్య పరీక్షలు చేసామన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు పరిసర ప్రాంతాలను పరిశీలించి పిచ్చి మొక్కలను పీకేసి దోమల మందు పిచికారి చేయించానన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సిహెచ్ఓ పఠాన్, హబీబ్ ఖాన్ దోర్నాల మలేరియా సబ్ యూనిట్ సూపర్వైజర్ కందుల ఇశ్రాయేల్, జడ్డు వెంకటేశ్వర రెడ్డి పి.హెచ్.సి పి.సూర్య కుమారి, పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎం, సామాజిక ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దేశభక్తి పాటలు పోటీలు



దర్శి మేజర్ న్యూస్ విద్యార్థులకు దేశభక్తి గీతాల పాటలు పోటీలను దర్శిలో ఆదివారం నిర్వహించారు. 58వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు గ్రంథాలయోద్యమానికి సేవలందించిన ప్రముఖులు నీ గాడి చర్లహరి సర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్సార్ రంగనాథన్, పాతూరు నాగభూషణం తదితరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి సేవలో గ్రంథాలయ ఉద్యమంలో వారి పాత్ర గురించి పిల్లలకు పాఠకులకు వివరించారు చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. విద్యార్థులచే నీతి కథలు చదివించడం, పుస్తక పఠనం యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం గ్రంథ పాలకురాలు వి.విజయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థులకు దేశభక్తి గీతాల పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. సుంకర వారి పాలెం లో దొంగతనం. మండలంలోని సుంకర వారి పాలెం లో దొంగతనం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ గ్రామానికి చెందిన గునుపూడి సురేష్ ఈ నెల 10వ తేదీన బంధువుల దగ్గరికి చిలకలూరిపేటకు వెళ్లాడు మరలా తిరిగి సోమవారం సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో దొంగతనం జరిగిందని గుర్తించారు. ఇంటి కి వేసిన తాళం పగలు గొట్టి, బీరువాలో గల సుమారు రెండు న్నర కేజీ ల వెండి వస్తువులు, రెండు సవర్లు బంగారం 50నగదు పోయినట్లు బాధితుడు గునుపూడి సురేష్ తెలిపారు .

## విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు వ్యాసరచన పోటీలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలలో భాగంగా ఆదివారం గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు వ్యాసరచన పోటీలు జూనియర్స్ అండ్ సీనియర్స్ రెండువిభాగాలకు నిర్వహించారు. ఈకార్యక్రమానికి విద్యార్థినీ విద్యార్థులు 50మంది పాల్గొన్నారు. 17 /11 /2025 సోమవారం గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు కవి పరిచయం పాటల పోటీలు బాలికలకు స్కిప్పింగ్, గేమ్స్, నిర్వహించబడతాయన్నారు. ఈకార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు ఎక్కువసంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో అన్నియును కూడా గ్రంథపాలకుడు పి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.



## ప్రముఖ అంబేద్కరిస్టు పట్టపు శీనయ్యకు ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ గజిటెడ్ ఆఫీసర్స్ నాయకులు, బహుజన టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పట్టపు శీనయ్యకు బిటిఎ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన స్మారక సభలో ఆయనకు నివాళులు అర్పించారు. దళిత జనుల కోసం, దళిత ఉద్యోగుల కోసం, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం నిరంతరం తపించాడని ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమానికి బిటిఏ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు అధ్యక్ష వహించగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, సీనియర్ జర్నలిస్ట్ వి. భక్తవత్సలం, ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర వధన్‌లు అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బిటిఏ రాష్ట్ర, జిల్లా నాయకులు శరత్ చంద్రరావు, ఏల్చూరి మాధవరావు, దేవసహాయం, కొండలరాయుడు, తిరుపతి స్వామి, ఏ. విజయ్ కుమార్, బాజీ బాబు, కృపారావు, తదితరులు పాల్గొన్నారు.